# రాతి చెంత బొంమి

ఉదయభానుడు బద్ధకంగా ఒళ్ళు విరుచుకుని వెచ్చని తనలేతకిరణాలతో పచ్చనిచేలకు కితకితలు పెడుతున్నాడు. పట్నవాసం వాడే ఐనా పల్లెలంటే మహాసంబరపడేవాడు జగన్నాథం. తాతగారివూరు అక్రితం రోజే వచ్చేడు. కిటికీ లోవించి ఏటవాలుగా ప్రాకి వచ్చినట్లు తన గది లోకి తొంగిచూసిన బంగారు కిరణాలకు మెలకువవచ్చి, బద్ధకం వదిలించుకుని చెంగున యువతలికి వచ్చేడు.

అతగాడి మావయ్య రంగారావు "చుంయ్ చుంయ్" మని పాలు పితుకుతూనే, అదివరకే రసగంధాయుణమైన వాదన కొనసాగిస్తున్నాడు తండ్రి గోవర్ధనరావు గారితో. ఆయనకి తొంభైయ్యో పడివచ్చినా దేహదార్ఢ్యం కంటమార్దవం యింకా సడలిపోలేదు. ఆయుననంతా —ముఖ్యంగా చరిత్ర కాస్త తెలిసినవాళ్ళు గదర్




వీరుడని కూడా అంటారు. తాతగారి కళ్ళల్లోని ఎర్రనికాంతికి కొంచెం చలించి —"విషయమేమిటి తాతయ్యా" అన్నాడు జగన్నాథం.

"ఇదుగో వీడిలాంటి కుర్రవాడున్నాడనుకో" తాతయ్య రంగారావు నుద్దేశించి అతగాడికే చెప్పసాగాడు. "వీడికేం తెల్సు? వీడికెట్లా తెలుస్తుంది కూడాను ... ఈదేశానికి యీగౌరవ ప్రతిపత్తులు రావడానికి యీగడ్డమీద ప్రాణులకు యీస్వేచ్ఛావాయువు పీల్చుకుందికి ఎంత

పరాజీ

సంగ్రామం. ఎంత బలిదానం... జరిగిందో.'' తాతయ్య క్షణం ఆగి చెప్పసాగేడు. ''ఒకవేళ నువ్వంటావేమో ఎందుకు తెలియాలి?' అని .. మరి దీన్ని కాపాడుకోవల్సింది ఎవరూ అంట? ఈ 'యువత' కదూ? ... మరి వీడికి చైతన్యమూ, ద్విగుణీకృతోత్సాహమూ కార్యనిరతి యిచ్చేవీ, యీవిప్లవగాథలూ, త్యాగచిహ్నాలూ గాదూ?''

ఆయన ఆవేశంలో మాటాడుతూ జగన్నాథం కేసి తిరిగి ''మీమావయ్య దెయ్యాలంటే భయపడుతున్నాడురా అబ్బాయ్! వూరికొసని రావి చెంత బావిలో దెయ్యాలున్నాయ్‌ట! దేవతల నెందరినో దెయ్యాలనే మనం చెయ్యిజార్చుకున్నాం ... యిప్పుడు బలిదానమైన దేవతల చిహ్నాలేనా ఆరాధించుకోనులేకపోతే చైతన్యవంతం అయ్యేదెల్లా?'' అంటూ వుండగానే అట్నుంచి రంగారావు ఒకకంట పొలుపిండుతూనే చెప్పసాగేడు యిటు తిరిగి. ''అదికాదురా జగ్గూ'' అన్నాడు — జగన్నాథం యిరుపక్షాల వాదనలూ విని విషయం అర్థంచేసుకోడంగన్నా గత్యంతరంలేమి మావయ్యను వినకతప్పింది కాదు. ''వూరి పొలిమేరల్లో దెయ్యాల రావి చెంత స్వాతంత్ర్య సమరలక్ష్మి స్మారకచిహ్నంగా ఒక ఆలయం మండపం నిర్మించాలంటాడు నాన్న... వూర్లో అందరికీ అది దెయ్యాల రావి అనీ భూతాల బావి అనీ అనుమానం ....''

జగన్నాథం ఏం మాటాడతాడు?

రావి చెంత బావియేమిటో తనకు తెలియదాయిరి.

అంతలో పద్మ అతగాడిని రక్షించడానికా అన్నట్లు వచ్చి ''అమ్మ తొరగా స్నానం చెయ్యమంటోంది బావా!'' అంటూ చెప్పి రివ్వున పావురాయిలా పారిపోయింది.

స్నానం చేస్తూన్నంతసేపూ తాతయ్య మాటలే అతని చెవుల రువ్వేయి. ''ఈగడ్డను పుట్టి యీమట్టిని కలుస్తూ వున్నప్పటికీ తల మీద వెంట్రుకలకు సైతం జిజియా కట్టేవ దౌర్భాగ్యులం మనం. యివాళ యీ వునికిని యీ ప్రతిష్టను మనకి ప్రసాదించినదెందరి త్యాగధనుల బలిదానమో తెలుసా? ..... /

'నీకివాళ అంతర్జాతీయంగా లభించిన గౌరవం మాది ఎందుకులే అలా వుంచు ... అసలు వునికి ఎంచాతో తెలుసునా ...అబ్బాయ్ తెలీదురా నీకు... మా బతుకుల్లో మూడువంతులు బానిసలుగానే గడిచిందిరా'' అన్న తాతయ్య మాటలు గుండెల్లో నాటేయి.

అతగాడు స్నానం ముగించుకుని గదిలో అడుగు పెట్టేసరికి పద్మ ప్లేటునిండా, అరిసెలూ, చక్కిలాలూ తెచ్చి వుంచింది మేజాలు మీద. ... వెండిగ్లాసుతో నీళ్లు పట్టుకుని నించుంది ప్రక్కని.

''ఇడ్డెన్లు తెస్తావేమో ననుకున్నాన''న్నాడు నవ్వుతూ. ''రేపు అమ్మ వాసెనపోలి పెడుతుందిట ... మరి యిక్కడ హొటేళు మంచిది లేదుగా ....'' అంటూ పద్మ గ్లాసునక్కడ పెట్టి ''కాఫీ తెస్తా నుండూ'' అంటూ గునగునా వెళ్ళిపోయింది.

రావి చెంత బావి .... రావి చెంత బావి .... అదే యేదో ఘనీభవించిన సమస్యలా పీకింది జగన్నాథం మనసు.

పద్మ కొంగుతో పట్టుగుని వెండి 'గళాసు' తో తెచ్చింది కాఫీ.

''జానుగాని పద్మా! తాతయ్య రావి, బావి అన్నాడేమిటీ?'' అడిగేడు జగన్నాథం, కర్పూరం బొమ్మలాంటి ఆపిల్ల లావణ్యాన్ని కన్నార్పకుండా జూస్తూ.

''అదా? అదంతా ఓగొడవలే ... తాతయ్యది ఒక్కడిదీ ఓపక్షం .... వూరి పెద్దాళ్లందరిదీ యింకో పక్షమూను. ఉత్తర వీధి తెలుసుగా అటుకేసి పొలిమేరల్లో వల్లకాటికి యివతల పూసలూ అద్దాలూ వాళ్లగుడిసెలున్నాయ్‌లే. ఆ ప్రాంతంలోనే వుంది. ఓపాడుపడ్డ గోడలూ, బావిచెంతనే పెద్ద రావి చెట్టున్నూ... బండీలో వస్తూవుంటే నీకు అగుపించలా?'' — పద్మ ఖాళీగా వున్న మరో కుర్చీని ఆనుకుని తలవంచుకునే చెప్పసాగింది.

''వూఁవూఁ... వుంది ... దాని గురించి తాతయ్య మావయ్యా ఎందుకబ్బా పోట్లాడుకోవటం?...'' అని తలూపి, పరధ్యాన్నంగా వెండిగ్లాసు చేత బుచ్చుకున్నాడు. చెయ్యి చుర్రున అంటుకు పోయింది. 'అబ్బ' అన్నాడు.

ఉలిక్కి పడ్డది పద్మ. ''భలే బావవే... ఆయ్యో చెయ్యి కాలిందా ? యిదేం బాధబాబూ ! వుండు గాజుగళాసు తెస్తా '' అంటూ నొచ్చుకుని వెళ్ళిపోబోయింది.

జగన్నాథం గభిక్కున ఆమె చెయ్యి పుచ్చుకుని, ''అహాఁహాఁ,... తప్పించుకు పోదామనా ? దొంగా... వీల్లేదు. ఆ కథ చెప్పు ఫర్వాలేదు, నా కాఫీగ్లాసు నీ కొంగుతో పుచ్చుకుని తాగుతా'' నన్నాడు.

''అమ్మ చూస్తే నా దవడలు వాయిస్తా నంటుంది. '' పావురాయిలా నించుని చెక్కిళ్ళు కందిపోగా చెయ్యి విడిపించుకుంది.

''ఇంకా కుర్రకుంక జగ్గాయిలనుకుందాయేమిటి అత్తయ్య? అల్లుణ్ని... యీ యింటి అల్లుణ్ని పై కాలజీ ఏమ్మెని తెలుసా ?'' అని గర్వంగా కాఫీ చప్పరించాడు. ఆ మాటకు బుగ్గలుకందిపోగావుగ్గపట్టుకుందికాఅన్నట్లుచలిక్కిలపడి అచ్చం పెళ్ళికూతురై పోయింది పద్మ. ఆ పిల్ల అడిగింది, కొంచెం భయం మొహంలో వ్యక్తం చేసి, ''బావా నీ కెందుకు కుతుకం ? ... అందులో సదాశివంగారి కోడలు పడి చచ్చిపోయిందట.''

''అదెప్పుడూ ?'' జగన్నాథానికింకా కుతూహలం ఎక్కువయింది.

''నా చిన్నప్పుడులే.అంతేకాదు...ఆ రావిచెట్టుకే కట్టి పాత మునసబు లేడూ ఆయన్ని దొంగలు చావగొట్టారు. మర్నాడాయన శవం వేలాడిందట రావికొమ్మకి. అస్సలతగాడి చావుకి కారణమే కొందరు దొంగలంటే... కొందరు దయ్యాలంటారు. '' అంటూ లేచింది పద్మ.

''మరేం యిదంతా ఎందుగ్గానీ రేపు స్వాతంత్ర్యం పండుగ కదా ? నా కేం బహుమానం తెచ్చావ్ బావా ! '' అన్నది కాఫీగళాసు అందుకోబోతూ. అంతలోనే సిగ్గుచాటున మొహంలోని ఆనందం దాచుకుంది.

జగన్నాథానికికూడా ఆ పిల్ల అందం మించిన ఆలౌకికానందం వేరే లేదుకాని, ఆ సమయాన అతని జిజ్ఞాస రావిచెంత బావిమీదనే వున్నది. అదీగాక, అది మరింత ఎక్కువే అయింది. పద్మ చెప్పిన ఉదంతానికీ తాతయ్య పట్టుపట్టే పవిత్రమైన స్మారక చిహ్ననిర్మాణావసరానికి సమ్మంధమే లేదు ?

పద్మచేత గ్లాసు పెట్టకండా తనవెనుక దాచుకుని ''నీకోసం మాంచి బహుమానం తెచ్చాగానీ, నాకా రావి కథ ... అంటే తాతయ్య చెప్పింది చెప్పు ...'' మన్నాడు ఖండితంగా.

''అయ్యో అమ్మ అవతల బోలెడు పనుందని పిలుస్తూంటే యిదేంపిల్లాడమ్మా ... అదేం సినిమానా?... తాతయ్యనే అడగరాదూ ?''

ఎప్పుడొచ్చినా సినిమా కథలు తనకు తానై చెప్పే బావ తనను కథ అడగడంలో సబబు కనుపించలేదా పిల్లకి.

''అచ్చా ! నువ్వు చెప్పవ్ ! సరిలే తాతయ్యనే అడుగుతా...నీకు బహుమానం వద్దన్న మాటేగా! గళాసు యిచ్చేస్తూ దొంగకోపం నటించాడు.

అంతలో దగ్గు వినిపించింది.

అంతలోనే అవతల్నించి ''ఒసేవ్ !! పద్మా ఎక్కడే!'' అంటూ కేకా వినవచ్చింది.

పద్మ మెరుపులా మాయమయ్యింది. ''తాతయ్య తనకి కథ చెప్పదూ, నన్ను చంపుతున్నాడు మరీను. '' అని సిఫార్సుచేసి మరీ పారిపోయింది.

జగన్నాథం వినయంగా తాత పడకకుర్చీమీద కూర్చున్నాడు.

సూర్యుడు బారెడేసి పై కెగబాకినకొద్దీ తీక్ష్ణకిరణుడయినట్లు తాతయ్య కళ్లు క్షణ క్షణానికి చైతన్యోజ్వలములైనై.

''ఎన్నాళ్ళు బానిసత్వం ?'' ఆయన నిట్టూర్చాడు. ''ఎంత మంది బలిదానం? అబ్బ అదిని ఆలెగ్జాండరుకే దుర్మహోదార్తాన బానిసయినాడో, యింటిగుట్టు లంకకు చేటు అయిందో, కాని మొన్నటి గాంధీజీ గుండెల తర్పణ అయ్యేదాకా, మనల్ని పీడించింది. ఆ మహానుభావుడు స్వేచ్ఛ యిచ్చాడు. దౌర్భాగ్యులం. ఆయన్నే తిని వేశాం. '' తాతయ్య ఆవేశందీర్ఘోచ్ఛ్వాసనిశ్వాసాలను గమనిస్తే తెలుస్తోంది.

''పిల్చి వదిలిన పిప్పిలాంటిదీ రత్నగర్భ నేడు. తిరిగిదీనినిరాగరంజితమూ,సస్యశ్యామలమూ మీ యువకులే చెయ్యాలయ్యా. అసలందుకే

పూరవతల బావి పునః ప్రతిష్ఠించి, రావికి మంటపం కట్టి లచ్చి పేరంటాలనుకొలవమంటాను. అక్కడ చైతన్య జ్యోతిని వెలిగించండ్రా అంటాను. వుహూఁ! వింటేనా ! వీళ్ళు భయంమండా! మీ మావయ్య నా కడుపున పుట్టాడేకానీ వ్ప్ ..... .... ....''

తాతయ్య చెపుతూవుంటే జగన్నాధం గుండెల్లో రక్తం వడివడిగా పరుగెత్తింది. ఆయన మీద విశ్వాసమే కాదు, దేశం అంటే కన్నతల్లి లాగా ప్రత్యక్షమయ్యింది. మమత, తపన, కలి గింది.

''మరి అక్కడ బలిదానమైన త్యాగమూర్తు లెవరు తాతయ్యా!'' తాతయ్య చుట్ట, మను మడి ప్రశ్నకు అతని ఆశయాతీవ్రతలాగా భగభగ వెలిగింది. తాతయ్య చెప్పాడు. '' విను. సుబ్బారెడ్డి తరతరాల క్రిందట తెలుగు వీరుడు. లచ్చిందేవి నిజంగా గ్రామదేవత కాదగ్గ త్యాగ మూర్తి.

జగన్నాధం రాతిబొమ్మలా కూర్చుని విన్నాడు. కధలు తాతయ్య చెపుతూ వున్నంతసేపూ మిట్ట మధ్యాహ్నమయింది. ఈ ప్రపంచాన్ని మరిచి పోయివతాతామనుమల్ని పిలువవచ్చిన పద్మ అట్టే రెండు క్షణాలు విస్తుపోయింది.

''తాతయ్యా ! అమ్మే ... మరేమో ... అమ్మ మిమ్మల్ని '' అంటూ ఆ పిల్ల మేల్కొ లిపేసరికి యిద్దరూ బాహ్యప్రపంచంలో పడ్డారు.

అదీకధ. సుబ్బారెడ్డి ఆ విధంగా బలిచిక్కానికి గురియై దారుణమయిన మరణానికి నోచుకు న్నాడు. అయితే, మిత్రద్రోహం తలపెట్టిన ఆంజనేయులు మాత్రం ఏం బావుకున్నాడు ? రివిన్యూ యిన్స్పెక్టరుగిరీ వూడి, వాతజ్వరంలో తీసుగుని, తీసుగుని హరీమన్నాడు. స్వామిభక్తి సూచించిన లచ్చి నూతిలో బడితేనేం యిలదేవత అయ్యింది. నిజానికి యీ కధేనురా బాబూ..నా యిరవయ్యోయేటనన్నుదేశభక్తికిఅంకితం కమ్మని ప్రేరేపించింది. నేనున్నూ ప్రాణాలు వదిలేస్తే పోయేది. కానీ నన్ని స్వతంత్ర భూమిని చూడ మని దైవం వుంచేశాడు. తొంభై సంవత్సరాలీ ఘటానికి,యిక చూడలేనురా యిప్పటి జడత్వం, స్తబ్దత్వం!... ఉదాసీనత నిండుకున్నది యిక్కడ. కన్ను మూస్తే ...''

తాతయ్యవెనుక బరువుగా కదిలాడుజగన్నాధం. అతనిలో లౌకిక చైతన్యమేమీ లేదు. ఆ లౌకిక శక్తి ఏదో అతని నరాలలో ప్రవహిస్తున్నట్లుంది. అది విద్యుచ్ఛక్తిలా వుంది.

తాతయ్య తొలిరోజులలో గదర్ వీరుడు. తర్వాత ఎన్నిసార్లో జైలుకు వెళ్ళాడు. పదవీ చ్యుతుడేకాదు, ఆస్తి పాస్తులనూ కోల్పోయాడు. పరారీయై ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో కాబోలు వచ్చాడాయన. ఆయన గాంధీని చూశాడు.

అతగాడు నెస్సి కథలే జగన్నాధం యువక మెదడంతా ఎండిపోయింది. అతని ఎడదనంతా యేమో చేద్దాము దేశానికి అన్న వుత్సాహంతో నిండింది. భోజనం దగ్గర పరధ్యాన్నం తప్పించు కోలేక పోయాడు కూడాను.

సూర్యుడు పడమర కొండలకేసి రధాన్ని వురక లెత్తిస్తున్నాడు. అతని కొరడా దెబ్బలకు రక్తసిక్తమయిన గుర్రాల తనువులేమోనన్నట్లు ఆకాశం అరుణారుణమవుతున్నది. జగన్నాధం మస్తిష్కంలో రావిచెంత బావిని సందర్శించాలన్న కోరిక అదిమినకొద్దీ పెరిగిపోసాగింది.

అక్కడ వున్నవి దెయ్యాలా ? అతగాడు సైన్సు విద్యార్థి, సైకాలజీ స్పెషలిస్టు ... అక్కడ కలది దివ్యస్ఫూర్తి శ్రీయా ? ఏమిటి? చూడవలెనను వుత్కంఠ ఎక్కువయ్యింది.

లచ్చి కుంఫిణీ దొరకి శాపంపెట్టి వ్రుతశిశు వుతో సహా, యీ గడ్డకి బానిసత్వం తొలగించ మన్న ఒకేఒక్కకోర్కెతోనూత బడ్డది. తాతయ్య అన్నట్లు ఆమె పేరంటా లయ్యేవుంటుం దేమో ? బలిచిక్కానికి బలి అయిన సుబ్బారెడ్డి ప్రాణాలు 'స్వతంత్రం, స్వతంత్రం' అంటూ ఎలా ఎగిరిపోయాయో, అతగాణ్ణి యినుప చిక్క ములో వేలాడదీసి, రావిచెట్టు నొక్కసారి సంద ర్శించాలన్న కాంక్ష వుధృతమయ్యింది.

పద్మ చెప్పిన హత్య, ఆత్మహత్య రెండున్నూ జరిగి యింకా రెండు దశాబ్దాలే. తను వాటిని నమ్మలేదా ? అలాగే తాతయ్య చిన్నతనాన జరిగిం దీ వుదంతం. అది ఆనాడు విప్లవోద్దీపన కయితే, యీరోజు చైతన్యోద్దీపనకి పనికివస్తుంది కదా! తాతయ్య చెప్పినట్లు మంటపం నిర్మించ కూడదూ.....

జగన్నాధం పద్మ యిచ్చిన వక్కపొడి పరధ్యా న్నంగా నోటిలో వేసుకుని ఎవరో పిలిచినట్లు లేచేడు.

''అలా షికారు పోయొస్తా ... అత్తయ్యకి చెప్పు'' అంటూ బయటకు దారి తీసాడు.

''అయ్యో ! అసుర సంధ్యవేళ దీపం వెలిగించనీ బావా ! అమ్మ కోప్పడుతుందీ '' వారించింది పద్మ.

''వద్దు, వద్దు ... మావయ్య వచ్చేశాడంటే యిక ఎటూ పోనివ్వడు. నీకు అట్నుంచి వచ్చి బహుమానం యిస్తాగా; నన్ను పోనీ. '' అని పద్మ నడుంచుట్టూరా చెయ్యివేసి దగ్గరగా తీసుకో బోతూ, అంతలో వదిలేశాడు, అత్తయ్య అటు వెడుతూవున్న చడి గమనించి.

''బహుమానం సంగతి దేవుడెరుగు .... నువ్వు మాత్రం రచ్చబండ దాటి వెళ్ళకు. '' చెప్పింది పద్మ, భయం కళ్ళల్లో తొంగిచూడగా.

జగన్నాధం బయట పడ్డాడు. ఆ పిల్లమాట అతని చెవిని పడలేదు. చీకటి తెరలు పల్చ పల్చగా జారుతున్నవి. ఆలిమందలు యిల్లు చేరిపోయాయి.

అతని పాదాలతనిని అప్రయత్నంగా వుత్త రంగా మట్టిరోడ్డు మీదుగా శ్మశానం కెడంగా వుండగల రావిచెంత బావికేసి నడిపిస్తున్నాయి. వస్త్రకాంచితం పట్టినట్లున్న మట్టి మెత్తగా అడుగులక్రింద తగులుతున్నది.

ఆకాశాన ఆలస్యమయ్యిందన్న హడావిడిగా కొన్ని గబ్బిళాలు సాగుతున్నాయి. రోడ్డుకటూ యిటూ కొంతమేర రక్కసపొదలూ, జిల్లేడు చెట్లూ, బ్రహ్మజెముడు, పొదలూ తుప్పలూ మొండిచెట్లు .... పుట్టలూ. అంతరిక్షాన యింకా అంతరించని కాంతులు, ఆకాశాన్నంటే వృక్షం అకులమీద చిరునృత్యం చేస్తున్నాయి.

జగన్నాధం సైన్సు పుస్తకాలను నమ్మేడు. పద్మ కథలోని దెయ్యాలనూ, తాతయ్య ఉదంతం లోని దేవతలనూ మర్చిపోదామని అతగాడి తాప త్రయం. అతని మనస్సులోని ఆరాటం...ఆ ప్రయత్నంతో తగ్గలేదు. దిదృక్ష సడలలేదు. ఎడంపక్క దూరంగా వల్లకాడున్నది. చితిఏదో కాలుతున్నది. జగన్నాధానికి జ్ఞాపకమొచ్చింది, భాస్వరం మండితే మనుషులు కొరివిదయ్యా లంటారని తను చదివేడు.


అతగాడు ఎడంప్రక్క డొంకలోకి దూరేడు. బహుశా అదే .... అంతెత్తున అగుపించిన రావికి దగ్గరమార్గం అనుకున్నాడు. మట్టిరోడ్డు మీద సుదూరాన వినవచ్చిన ఎద్దుల జేగంటలు వినరాలేదు. రోడ్డు ఎడమైపోయింది. కీచు రాళ్ళు...వాలుతున్న చీకట్లను చీల్చిందికా అన్నట్లు రుప్పేస్తున్నాయి.

రాయివేటు దూరంలో ఎడంగా ఎడంపక్కని వున్న కొద్ది గుడిసెల్లోంచి పొగతాపీగా ఎగస్తు న్నది. ఊరి పొలిమేరలో అతగాడు దాటివచ్చిన అమ్మవారిగుడి, అమ్మవారి వృక్షమూ యిత్యాది చీకటిజాలులో మరీదూరంగా ఐనట్లు అనిపిం చేయి.

వెనుకాడిని జగన్నాధం మనసు మాటలలక్ష్య పెట్టనట్లు అడుగులు గజిబిజి పొదలను దాటి ముందుకే నడిపించేయి. పక్షుల పొకేవేళ దాటి పోయింది. అసురసంధ్య కరిగిపోయింది. ఒకటీ అరా నక్షత్రం ఆకాశాన పొడిచింది.

జగన్నాధం కాళ్ళ దగ్గర్నించి రెండు అడు గుల దూరంలో 'సరసరా' ఆకులమాటున యేదో ప్రాకినట్లయింది. పాము? .... కాని జగన్నాధం యేదో అభూతశక్తి నెడుతున్నట్లు, ఆ రావి తన గమ్యమైతే దృఢనిశ్చయుడైనవాడువెడుతున్నట్లు ముందుకే అడుగు వేసేడు.

రక్కసి పొదల కవతల ... పుట్టలు బలిసిన రాతిగోడలు— పిచ్చిమొక్కలూ, వాటినిండా సాలెపట్లూ, నరసంచారం ఎక్కడాలేమి, భీతాహం గడ్డగా పేరుకుంది. రావి నిటారుగా అంతరిక్షపు టంచులను చూస్తోవన్నట్లు గంభీరంగా నించు న్నది. దాని కొమ్మలను ఆకులు అంతంత మాత్రమే వున్నాయి. పక్షులు సైతం వాస యోగ్యంగా భావించని దానిని నాలుగైదు కొంగలు మాత్రం వాడుకుంటున్నట్లుంది. తెలతెల్లగా దక్షిణ కొమ్మలమీద వాటిజాడలు అగుపించేయి జగన్నాధానికి.



"సెలయేటి నిలువుటద్దం" —యస్. అజాద్

పురావస్తుశాఖను నమ్మించగల ఆధారాలతో గాదుకాని...అదేదో శిథిలమైనరాతి భవనమనిభావించేడు జగన్నాధం. శ్మశానం ఎరీదగ్గిరిగా అనిపించింది. గూబకూత అప్పుడే అతని గుండెల్లో అర్ధరాత్రి స్ఫురింపజేసింది.

అవ్యక్తమైన కుతుకంతో ధైర్యం పుంజుకుని రాళ్లగుట్టల మధ్యకి, — కాలికిందివి గడ్డిపూలో విషసర్పాలో తెలియకుండా బూట్లతో తొక్కుతూ నడిచేడు.

నిటారుగా అసంఖ్యాకమైన శిశిరవసంతాలకి ప్రతిగా నిలబడ్డ రావికేసి నడిచేడు. సుబ్బారెడ్డిని కుంఫిణీవారు బతికుండగా యునపచిక్కంలో దింపి వ్రేలాడదీసినప్పుడూ రావివిమీ అనివుండదు. ఇప్పుడున్నా అంతే. అది జగన్నాధాన్ని పేరుకున్న చీకట్లకంటే ఎక్కువ ఏమీ భయపించలేదు. కాని అతని ముక్కున చెమటపోసి అది శరీరమంతటా పాకింది.

రెండుక్షణాలట్టే వుండిపోయేడు.

ఎదనంతా యుగయుగాల వెనకటి నెత్తురు ప్రవహిస్తున్నట్లుంది. రావికి చెంతనే చాలాపెద్ద రాతిగోడలు....కూలినబావి—దానినే వుదయం తాతయ్య భావిచైతన్య స్రవంతి దోహదంకాగల బావిఅన్నాడు. కాని దాన్నిచూస్తే లోపల చీకట్లో పొలిపట్లో మాత్రమే గాదు ...ఏమో ఏమిఃటా యోనన్న భయంవెన్నుపూసలో జర్రున జారింది జగన్నాధానికి.

దూరాన ఓచితి కాలఃతున్నది. అటు దృష్టి సారించేడు జగన్నాధం. మనిషి బతుకెంత క్షణికం.

అంయితే అతని వునికి ఎంత శాశ్వతం.

యుగాఃనాటి చరిత్ర ంబూబూడిదగా మిగలుస్తుందికదా. తరతరాలనాటి తపన ంబూమట్టిలోనించే రగులుస్తుంది. అస్తికలు గంగలో కలిపినా అస్తిత్వం నిలుపుకోగలః వాడు మనిషి ఒక్కడే ..

నిటారుగా ఆ 'రావి'లాగే అతని చరిత్ర వింపుంటుంది. నిగూఢంగా ఆ బావిలాగ అతని గతం—అతని భవితవ్యం—ఒకటి శిథిలమై — మారొకటి అనూహ్యమవుతాంయి. మనిషిది చరిత్ర—అతగాడిది భూగోళం—అతనిదిశాస్త్రం

ఇవేమీ గతాన్ని కాదనగల వర్తమానాలూ కావు.

జగన్నాథం బావితిన్నెమీదికే, రావిక్రిందికి వెళ్దామనుకున్నాడు. బహుశా ఆ బావిలో ఎన్ని తరాలనించి, న్యాయంపొందలేని అభాగ్యులు— దూకి తమ ప్రాణాలు తీసుకున్నారో?...ఆరావి కొందరి పిరికివాళ్ల పీకెలు దొంగలు ''పురిపో శారో'' ఎవరిక్కావాలి. కాని, అదే రావికి ఒక దేశభక్తుడు, తన మాతృభూమి విముక్తిని కోరుతూ బలిదానమయ్యేడు—ఒక అబల— ఒక మాతృమూర్తి స్వామిద్రోహం తలపెట్టని నేరా నికి, తనగడ్డను—తనమట్టిని ప్రేమించిన నేరా నికి—ఆ బావికి బలి అయ్యింది.

అతనిలో ఆవేశం అద్వితీయమైనది కలిగింది. తిండి గుడ్డలకేనా యీజీవనం పరిమితం?— జాతీయత అనేది ఒకటి ఉన్నదిగదా. అహంకార పూరితమైన స్వార్థచింతనగా జాతీయతను,సం స్కృతిని తోసిపారేద్దామనుకుంటే మిగిలేదేమిటి? బహుశా యీదేశానికి పరదాస్యపు సంకెళ్లనేమో?

తన గడ్డను త్యాగులూ, ఋషులూ వెలిశా రంటే గర్వం..తనధిక నిస్సార నిర్భల జనసందో హపు జీవనోపాధికి చాలిన మట్టి అంటే వెంటనే సిగ్గు ఎందుకు కలగాలి......

ఆలోచనలే అతన్ని రావిక్రింద బావిచెంతనున్న తిన్నె మీదికి నెట్టినట్లు —తిన్నెమీదికి చేరు కున్నాడు జగన్నాథం.

ఆ నూతిలో చీకటి తప్ప యింకేముంటుంది? అంతా నిశ్శబ్దమ్.

పశ్చిమాన చంద్రుడు నిర్వంగా గుడ్డిగా వెలి గేడు. కథల్లో చదివిన మహాఋషిలాగ రావి, అత గాడి తపో నిష్ఠలాగున బావి.

అంతలో మరో భావన.. మరో భయం.

చుట్టూరా ప్రకృతి సుడిగాలిలా పెరిగిపో యింది.

నిశాకాంత నిశాచరుల గుసగుసలకు మళ్లీ ఆకులసవ్వడి. నూతిలోనుండిఒక క్షణంబుసలు— మరొక క్షణం 'తోడు కో తోడుకో చైతన్యం... పుంచుకో మదిని భావి పురోగతి' నన్నట్లు తెరుచు కున్న నోరులా బావి.

జగన్నాథం గుండెలమీద చెయ్యివేసుకున్నాడు. అతని గుండె దడ అతని గుప్పిట, సమ్మెటపోటులు గానాటుతున్నది.

''కాదు దేవతలు'' అని గొణుక్కున్నాడు జగ న్నాథం. లచ్చి.. లచ్చిందేవి,... సుబ్బారెడ్డి— స్వాతంత్ర్యసంగ్రామ చరితలో రాలికలిసిన అనంత తారకలలో అమూల్య తారకలు.

తనకీనాళ అంతర్జాతీయంగా పెరిగిన ఘనత ఎవరిది? అటువంటి ప్రతిపత్తులు లేకుండానే దూరాన గల చీకటిలో యీదేశం జనత కొన్ని వం దల ఏళ్లు కాలిపోయింది. కాని కొందరుఅమృత మూర్తుల బలిదానం తనకిది ప్రసాదించింది. అందులో ఒక చిహ్నమే రావి —దాని చెంత బావి.

జగన్నాథం మోకాలి చిప్పల దగ్గర సత్తువ జారినట్లు చతికిల బడ్డాడు.

క్షణమొక యుగంగా...ముందుకిగాక వెనక్కి నడుస్తున్నట్లున్నది. చీకట్లు వెన్నెలను కబళించి వేసినై. గజిబిజి రక్కస పొదలను కౌగలించిన తిమిరమే అరుస్తున్నట్లు కీచురాళ్లు.

రావి కొమ్మలమాటున ఆకాశం వున్నానన్నట్లు కాస్తంత కాస్తంతతొంగి చూస్తున్నది.రావికొమ్మ లలో ఒకటి ఉత్తరపుటంచు అందుకుందిలే అన్నట్లు సాగింది. భయం ఆకొమ్మనే వుందా?

గుండెలదడ తన చెవులకే వినబడుతుందా? చెమటలు.. కళ్లు మూసుకున్నాడు జగన్నాథం. కూర్చుందికి భయం..నించుందికి నిస్సత్తువు... దూరాన ఒక నక్కకూత క్షణక్షణానికి ఒంటిని మెత్తగా తాకుతూ చీకటి.. తనమీదకే జారు తున్నట్లు నక్షత్రాలు కాస్తదూరంగా, కాస్తదగ్గ రగా... చంద్రుడు కొండవెనకకి నిష్క్రమించేడు.

దేవతల భావన నింపుకున్నాడు.

ఆత్మ త్యాగం దేశభక్తి గల వీరులందరినీతలచు కున్నాడు. అంతలో అతనికి సాంబశివంగారి కోడలు అపవాదును భరించలేక యిదే నూతబడటం— మున్సబు కొండారెడ్డి దారుణమైన హత్యయిదే రావికి జరగడం—గుర్తుకి వచ్చింది...ఝల్లుమంది శరీరం.

ఉత్తరంగా సాగిన కొమ్మ కేసి చూడాలను కున్నాడు. అతగాడికి తన వునికి కరిగి పోతున్న ట్లయ్యింది. తాను స్థితం పంచభూతాల్లో కలిసి—ఆ భూతంగా, కాదు కాదు భూత కాలం లోకలిసి పోతున్నట్లున్నది. సైన్సు...సైకాలజీ— దేవతలు— దెయ్యాలు—రావి—బావి.....,విధ రూపంలా నిటారు వృక్షం.. చీకటిశాపంలా బావి అగాధకూపం.... సుడిగాలిలో గులాబిరేకులాతాను.

బావిగోడ నానుకుని భూతంలోకి తరాలవెను కకి, యుగాల కిందికి కరిగి పోయేడు.

చందమామ కొండవెనకనించి గుర్రమై కెర టంలా దిగి వచ్చింది. జున్నుముక్కలాగుంది.పూత రేకులాగుంది. రివురివ్వున వెనక్కి పరిగెత్తింది.

జగన్నాథం తనవునికి తనకి తెలియని........ వెతుక్కుంటున్నాడు.కాని గుర్రం టకటకా... రెక్కలు లేవుగాని అంతవేగంతోనూ, రంయ్యిరం య్యన...పంచ భూతాల్లోనూ కలిసిన అతడుదాని ననుసరించేడు.

గుర్రం మీద కండలు తిరిగిన—నల్లని ఆజానుబాహు విగ్రహం—మెలి తిరిగిన మీసాల దిగువ పులి మొనలాంటి నవ్వు..చిరునవ్వు...

ఎవరతగాడు? మున్సబు సుబ్బారెడ్డి

గుర్రం ఎగరడంలేదు. రౌతు చెప్పు చేతల్లో నడుస్తున్నది నేలమీద.

భరత పుత్రుడననే ఠీవితో నడుస్తున్న అత గాడికి వంటిమీద దుస్తులు లేని మనుషులు, నడుమున వెండి బిళ్లల మొలతాడు గోచీపం చెలూ ధరించిన బలిష్ఠులు— కండలు తిరిగిన కాడి భుజాల రైతు బిడ్డలు. తక్కువ నోటి చుట్టలు తీసి దండాలు పెడుతున్నారు

వూరంతా నాలుగు వీధులు.

వూరంచటి మధ్య రావి... అక్కడ తిన్నెమీద విడిసింది ఒక గుంపుజనం. ఆమధ్య విప్లవ పతాక లాంటి ఎర్రని శాలువ, చెవుల సువర్ణాభరణాల ధరించిన తేజోమూర్తి, కరణం పంతులుకి— మున్సబు గుర్రం దిగి అఖండ జ్యోతిలాంటి నేత్ర ద్వయంలో వంగి చేతులు జోడించి — తిన్నె మీదికి ఎక్కేడు.

''అక్కర్లేదు'' అతడి కంఠం వింటేనారి. ''పన్నులు కట్టక్కర్లేదు. కుంఫిణీ ఓడికి చిల్లి గవ్వ కట్టనక్కర్లేదు.. ఎవడబ్బ సొమ్మని వెళ్లచ్చు డికి యివ్వడం..రానే వచ్చింది తాంతియాతోపే సైన్యం యిటుకేసి.. మీరంతా ధైర్యంగావుం డండి..! మన స్వరాజ్యం మనకి కావాలి..యింకా మంకు తనంగా వూరుకుంటే ప్రాణాలున్నకట్టె లుగా మిగిలిపోతాం,....రండి దేవుడి దగ్గర శప థం చేద్దాం....'' జనం మేఘాలమీద నడుస్తు న్నట్లుంది. దేవాలయం గంటలు ''శంభోశక్తి మాం....మాంపాహిమాం''... అంతలో దూరాన ఒక్క జగన్నాథమే..నిర్వికార నిరాకార జగన్నాథమే విన్నాడు గాలిలోనికి పేలిన తుపాకీ.

అది పూసల ద్వారాలయిల్లు. ఇంటిముందు రకరకాలపాదులు.. పసుపు కుంకుమల ద్వార బంధాలు.

కోడిపుంజులు, పెట్టలూ..గొర్రెపొట్టేలు—

పాడుగుటోపీలు—నడుంపటకాలు—కత్తులూ తుపాకులు ధరించిన సిపాయి లక్కడికి హుటా హుటీ—రాక.

ఆవులు అంబారవాలు.........దూడల అంబే దీనాలాపాలు.... కుంఫిణీ సైన్యం....మున్సబు యింటి ముందు,యింటిమీద..కుంఫిణీసైన్యం. ఇల్లాలుముక్కున తమ్మి చెవుల కమ్మలు..నుదుట అంత ఎర్రని జ్వాలలాగ కుంకుమ......చేతుల కెర్రని గాజులు...కాలికి మట్టెలు కడియాలు ధరించిన మున్సబు గృహిణి యివతలికివచ్చింది.

కల్లుకంపు.కొవ్వు కంపు గుప్పు మన్నది.

గుర్రాలునృత్య సరళిలో అడుగులు వేసివచ్చని పాదులు ధ్వంసం చేసేయి. కోడిగుడ్లు చితచిత చితికి పోయేయి. ''ఎక్కడ?''అరిచిందొక కంఠం.

''సుబ్బారెడ్డి ఎక్కడ? కలెక్టర్ హుకుమ్... గిరఫ్తారీ...రాజద్రోహం అతని నేరం..''

జగన్నాథానికి భయమేసింది.తన గుండెఅక్కడ వుంటే కదా చెయ్యి వేసుకుందికి.......

ఇల్లాలి గుండెల కదుముకున్న దొక ఆడపిల్లా ఒక మగపిల్లాడూ.. ''ఛీపాపిష్టిమూక....రాజ ద్రోహి ఏమిటి...మీ దుంపలుతెగ..దేశద్రోహం మీది. ఆయనదేశాంతరాలు పారిపోయాడు .... పొండి.....'' ఆమె గర్జించింది ''పోయి గోదార్లో దూకి చావండి''

కొందరు విచ్చుకత్తులుగల తుపాకులనుఅడ్డం పెట్టుకుని యిల్లు జొర బడ్డారు..అంతాచిందర వందర....గాబులు గాదెలూ సైతం తెగ వెదికి అడ్డమొచ్చిన యిల్లాలిని నెట్టి...''వుహ్ ....''

వెతుకుతావ్'' అంటూ నిష్క్రమించేరు.

''మీది రక్తంరా? నీళ్ళురా అది!! దేశద్రోహంరా మీది!... అంటూ యిల్లాలు శోషిల్లి పోయింది.

ఆ దుష్ట చర్యకి గాలిలా చెలరేగి నిప్పులారగిలింది జగన్నాధం వునికి...దొరకని వునికి —అది గుడి దగ్గర స్థిరపడింది.

పెడరెక్కలు విరిచి బారులుగా నుంచోబెట్టేరు జనాన్ని... కరణంగారు... అకోసని మున్సబు సుబ్బారెడ్డి.....

''చెప్పండి..లేదా పేగులు చీరేస్తాం..గుండెలు కాల్చేస్తాం! ఎవరిందులో సుబ్బారెడ్డి ?''

అందుకు జనం వికటాట్టహాసమే జవాబు. అందులో ఒక్క కరణంతప్ప అందరూ మున్సబులే.....

'బాపనోడా' అంటూ పటాలంపెద్ద సిపాయి ఆయన పిలక పుచ్చుకున్నాడు. ''పంది కొవ్వు తింటావా?'' వెకిలిగా నవ్వేడు.—ఆనవ్వు సిపాయిలందరూ ఒక్కడే అయి అరిచినట్లుంది.

సుబ్బారెడ్డి బెబ్బులిలా ముందుకి లంఘించేడు. అంతలో కరణం కేక: ''ఒరే...వెంకడూ... నువ్వు తగ్గిరా'' పంతులు తనతలకాయతో వెనక్కి నెట్టేడు సుబ్బారెడ్డిని.

''వెంకడు?' సుబ్బారెడ్డి రెండు క్షణాలు విస్తుపోయి అంతలో ఆయన తనని రక్షించడానికి వేసిన ఎత్తు అదని గ్రహించి మనసా అతని పాదాల ముందు కరిగి పోయేడు.

''ఒరేయ్! కుంఫిణీవాళ్ళ మోచేతికిందనీళ్ళకు మొలిచిన కుక్క గొడుగుల్లా మీరు'' పంతులు అరిచేడు. ''సుబ్బారెడ్డి పరారీ ఐ వూరికి ఉత్తరాన ఉన్నాడు.. యిక్కడ నాటకం చిత్తగించి ఏం లాభవ్''—

కైపు దిగజారినట్లు గుర్రాలమీదా, గుర్రాల వెనకా పరిగెత్తారు పటాలం. ''ఎక్కడికి పోతాడు కాల్చేస్తాం'' అంటూ దౌడుతీశారు బానిస రౌతులు.

సుబ్బారెడ్డి కరణం పాదాలమీద వాలేడు. దృశ్యం కరిగిపోయింది.... పొగమంచులాగుంది అంతా.

దృశ్యం మళ్లీ ఘనీభవించింది.

అవూళ్ళోని ప్రతివాడిచేత నాగలియ్యో గొడ్డలియ్యో కొడవలియ్యో ప్రతి ఫలించింది'' ఓరి యెందవచ్చినోళ్ళా! అటు వస్తున్నార్రా వుత్తరంనించి తాంతియాతోపే..మీరాజ్యమెన్నాళ్ళో అనినవ్వింది జనత.కాని అది నిజంకాలేదు తుపాకులు పేలేయి.జనం శవాలు వాలేయి. ఆత్మలు జ్యోతుల్లా జ్వాలల్లా ఎగిసేయి.

మున్సబు యిల్లు

ఇల్లాలు గోడ నానుకుని రోదిస్తున్నది—''రేపు ఒక్కరోజు ఆయన పుట్టిం రోజు అన్నయ్యా.. ఒక్కసారి రమ్మను...''మంటున్నది. ఆమె ఎదురుగా పట్టుకండువా, నల్లకోటూ వ్యక్తి,తలపాగా అంజనేయులు కూచున్నాడు. రివెన్యూ యిన్ స్పెక్టరల్లే వున్నాడతి.

''ఎంత మాట... కరణంతో చెబుతా..చూస్తూగా మ్లేచ్ఛ సైన్యం యీప్రాంతాలకి రేపొక్కపూటా రానివ్వను— కాని వాడెక్కడున్నాడో..... అంచీలమీద గోదావరి దాటిపోలేదు కదా ?....'' ఆంజనేయులది కృతిమమైన ఆపేక్ష అని జగన్నాధం గ్రహించేడు. ''వద్దు వద్దు..పిచ్చిదానా! వీడే నీభర్తపాలిటి మిత్రద్రోహి'' అని చెబుదామనుకున్నాడు కాని తను లేడే అక్కడ ఎలా చెప్పగలడు. ?

ఆంజనేయులు లేచేడు.'నువ్వేం భయపడకు తల్లీ! నిజమే...రేపు నేను వాడిని చూడాలనుకుంటున్నాకాని.. ఎవరేనా చూస్తే బహుమతికాశపడి పట్టించేయగలరు, జాగర్త...అయినా, ధనం చెడ్డది.కానా దమ్మిడానా? వంద నవరసులు...ఐనా కరణంతో చెబుతాలే...''

''ఏమో నన్నయ్యా! నీదే భారం చూడూ! పిల్లలు తండ్రి కోసరం ఎలా అలమటించి పోయారో''

''అదిసరేగాని ఎందుకువచ్చిన వృధా పోరాటం యిది!.నువ్వు చెప్పరాదూ,కరణం పంతులికీ,జనానికి పన్నులుకాస్తూ, పారేస్తే పీడ విరగడ....'' ఆంజనేయులు గొంతు మాత్రమే వినవచ్చింది.

వుగ్రురాలైంది. కదనరంగాన గల ఝాన్సీలక్ష్మిలా వుగ్రురాలైందియిల్లాలు.''ఛీ! ఛీ! నా ప్రాణాలు తీసుకో అన్నయ్యా!'' ఆమె నిప్పులు కక్కింది కనులవెంట.''ఆమాట మాత్రంఅనకు'' గర్జించింది.


ఆంజనేయుల్ని పడిగజాలకపతల తెల్లగుర్రమీద ఒక బడా అఫర్ ఎదుర్కొన్నాడు. ఆంజనేయులు ఒంగి ఒంగి సలాం చేసి''గుడ్‌మార్నింగు గుడ్ మార్నింగు... తమరు బెఫికర్‌గా వుండండి సార్....నేను చెబుతా తర్వాత'నన్నాడు.

''గుడ్ సర్వెంట్'' అని దొరగుర్రం అదిలించుకుని వెళ్లిపోయాడు.

అంతలో గుర్రాలు దౌడుతీస్తున్నాయి. నక్షత్రాలాకాశాన విస్తుపోయి చూస్తున్నాయి. పూరవతల పూసలమ్మె లచ్చియింట మున్సబు జాడ పసిగట్టింది కుంఫిణీ పిశాచి.

అంతేకాదు. అతగాడు తాంతియాతోపేతో పోయి కలిసి; దక్షిణాదికి అతని రాకకు సుగమమార్గం వెయ్యనున్నాడను 'కుట్రను' ఆరోపించింది. అది గుర్రపు డెక్కల చప్పుడులో విని విస్తున్నది— ప్రాణాలతో తెమ్మని కలెక్టరు హుకుమ్.

దూరాన ఉత్తరాన...ముకులించిన కమలంలాంటి గుడిసె నుంచి సన్నని పొగ..అదే లచ్చిగుడిసె.... వంటిపిల్లతల్లి! పచ్చిబాలెంత లచ్చి!.. సుబ్బారెడ్డి అటు పారి పోయాడు..ఇటు కుంఫిణీ ముఠా జొరబడింది.''



భావి జీవన తరంగాలు

ఫోటో : ప్రభాకర్ మహాధిక్

లచ్చి కెవ్వుమన్నది. కూన క్యారు క్యారు మన్నది. "ఇది రాణీ హుకుమ్." తుపాకీ ఒకటి గాలికి పేలింది. ఒకదానిమొన ఆమె డొక్కలో నాటింది.

"ఎక్కడ? రెడ్డి యెక్కడ ? ?"

కెరటంలా దుఃఖించే లచ్చి సివంగిలా గర్జించింది. "ఇది నా బిడ్డ"—

అక్కున అదుము కున్న బిడ్డను లాక్కున్నాడొక ముష్కరుడు.

గుర్రాల తొక్కిడికి గుడిసె కూలింది.

లచ్చి పెనుగులాడింది.

మృత్యుదేవత వికటాట్టహాసం లాగుంది కలెక్టరు దొర నవ్వు.

"చెప్పువాడెక్కడ? యిదివరకే నీ మొగుడు తుపాకీకి ఎర అయ్యేడు..యిదుగో యిక నీబిడ్డ.." బిడ్డను క్రింద పారేశాడు.

లచ్చి "బిడ్డో యిది నాబిడ్డ'...నాగడ్డ యిది నాగడ్డో" అంటు శోషిల్లి సొమ్మసిల్లి పోయింది. బిడ్డ నందుకో బోయింది శక్తినంతా పుంజుగుని. మొహమంతా నెత్తురు చిమ్మింది.

ఆమెను బిడ్డమీద నుంచి తొలగించిందొక సైనిక పిశాచం. గుర్రం దొరది. ముంగాళ్లపై ద లేచింది. "చెప్పు" మనిఅరిచింది కొప్పు పట్టుకొని ఒక కంఠం. లచ్చి మాటాడలేక పోయింది.

గుర్రం బిడ్డ పొట్టమీదనే నృత్యం చేసింది. పసిగందు పువ్వులా నలిగిపోయింది. దొర నవ్వు అట్టహాసమే అయింది.

నేల అరుణారుణమై పోయింది.

తొలి విప్లవహాసం లాగుందా నెత్తుటి కండ.

అంతలో అట్నుంచి జనం గుంపుగా పిచ్చి ఏనుగులా వచ్చేస్తున్నది.

లచ్చి నెత్తుటి కండ నెత్తుకొని గుడ్ల నెత్తురే కక్కింది. కుంఫిణీ దుంప నాశనాన్ని నినాదిస్తూ బావికేసి వురికింది.

నిర్దాక్షిణ్యమైన కాలరాక్షసిలా బావి.

చెంతనే మృత్యు గహ్వరంలా బావి

అక్కడ తుపాకులు పేలేయి. గొడ్డళ్ళ, నాగళ్లు ఎగిరాయి.

ఇక్కడ లచ్చి మాత బడింది.

నెత్తురే నిండింది బావిలో. నక్షత్రమే రాలింది నింగిని. "విప్లవజల"లా నూతులో నిరుబికి పుబికి బుడగిలు రాసాగింది.

గుర్రాల డవుడు దూరమైంది.

అర్ధరాత్రి నిస్సత్తువగా వేకువ కాజొచ్చింది. ఆంజనేయులు రహస్యంగా చీకట్లో చీకటిలా నడుస్తున్నాడు. మున్సబురెడ్డి యింటి పెరటి గోడనానుకున్నాడు. విషసర్పంలా గోడ నెగ బ్రాకేడు. లోపల రెడ్డి... భార్యని ఓదారుస్తున్నాడు.

"లచ్చి దేవత.!.. అది మనకి ఇలవేలుపు. పేరంటాలు.... యివాళ నా పుట్టింటి రోజు కాదు. యిక యిది లచ్చి యిల దేవతయ్యి వెలిసిన రోజు! దాని ఉసురు కుంఫిణీ వోడి గుండెలుపీకుతుందిలే!

ఆంజనేయులు సంరంభంగా వెనక్కి నక్కి నక్కి పారిపోయాడు.

కాకులు కూయక మునుపే ఏభై పటాలం గుర్రం సకిలింపులు రౌతుల అదిలింపులు రెడ్డి యిల్లు చుట్టేసింది. "తలకింద కొండ నెట్టుకొని దేశం గాలించాము సర్కార్" రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ అన్నాడు దొరతో.

"చూడు చిత్రవధ చేస్తాం...వాడిని! రాజద్రోహిని" దొర గర్వంగా వికటంగా కసిగా దుర్మార్గంగా నవ్వేశాడు, వదర సాగాడు.

దొరకని రెడ్డి దొరికాడు? ఆంజనేయులు మిత్ర ద్రోహి? పిల్లల ఒడిలోనుంచి రెడ్డిని లాగేసి రాజానుగ్రహం కోసరం దేశ ప్రతిష్టనే అమ్మేశాడు. స్నేహాన్నే ఖూనీ చేశాడు.

రెడ్డిని పొడిచేరు. కొట్టేరు. భార్యా పిల్లలను చితకపొడిచి కాకులు లేచే వేళకి దండు దొడు తీశారు. జనం లేచే వేళకి డండోరానే వేశారు. "రెడ్డి చిక్కాడు" అని.

దేశద్రోహం కంటే మించిన నేరం మిత్రద్రోహం సన్మానం పుచ్చుకుంది. కాని ఇల్లాలి విచ్చుకత్తిలాంటి శాపం "దుంప నాశనం" కమ్మని అతని నుదుట నాటింది.

సుబ్బారెడ్డికి "బలిచిక్కమ్" శిక్ష విధించారు. రాజద్రోహం నేరానికి దేశ భక్తుడికి బ్రతికుండగానే యినప తొడుగు తొడిగారు.

నిలువునా దేశభక్తికీ, మాతృభక్తికి, లోహ కవచమే వేశారు. నిర్దాక్షిణ్యంగా వూరేగించారు.

నిటారుగా నించున్నది రావి. "రాజద్రోహాలకిదేశిక్ష. బుద్ధి కలిగి బతకండని" దండోరా వేశారు. రావి కొమ్మ ఉత్తరంగా పాపంలాగి దేశంపాలిట శాపం లాగ సాగింది. దానికే వేలాడదీశారు. నిలువునా చిత్రవధ! బలిచిక్కంలో దేశ భక్తుడి త్రాణ 'త్రాహి త్రాహి' అనలేదు. శాపం పెడుతూ కోపం రగులుతూ దాహం దహిస్తూ కొంచెం కొంచెం కోసుకుపోయింది. ఆరిపోయింది. ఆరిపోయిందా?...అందరి గుండెల్లోను జ్వలించింది.

తన చుట్టూరా యినుప కవచం బంధించినట్లుంది జగన్నాధానికి. తుప్పుపట్టిన యినుము కోసింది తన కండలను... గొంతులో ఎండిన ఎడారిలా దాహం. గుండెల్లోమండిన చితిలా ద్రోహం. పెనుగులాడేడు జగన్నాధం. చేతులు కదలవు. కాళ్లు కదలవు. ఇనుప చిక్కం నవిలేస్తున్నది.

మెల్లిగా సూది పోటులకు బాధగా కనులు తెరిచాడు జగన్నాధం.

పల్లేరు గడ్డిమీద బీటలు వారిన బావి తిన్నెమీద రావిక్రింద చిక్కని పొదల మధ్యని ఒళ్లు విరుచుకొని ఉలిక్కిపడ్డాడు జగన్నాధం.

ఉదయ కిరణాలు అతని కళ్లల్లో పొడిచాయి.

రావి కొమ్మ "ఉత్తరంగా సాగినది" అలాగే వుంది. బావి గంభీరంగా అలాగే వుంది.

కొసనున్న చిటారు ఆకుమీద 'మిగిలిందిక చైతన్యం సుమా.... తొలగింది చీకటి — చల్లారింది విప్లవం మిగిలిందిక చైతన్యం అన్నట్లు వెండి కిరణాలు మెరిశాయి.

జగన్నాధం "ప్రత్తువ" తెచ్చుకొని విలబడ్డాడు. తాతయ్యకి చెప్పాలి.... వూళ్లో వాళ్లెంత యిదవుతున్నారో తన గురించి చెప్పాలి వాళ్లకి. నేడే కదూ స్వతంత్ర దినం.?

కట్టాలి "రావిచెంత బావి" కొక మంటపం. వెలిగించాలొక జ్యోతి సుబ్బారెడ్డికి — వెలిగించాలొక జ్యోతి లచ్చికి —!!! ★

